

# స్నేహం విలువ

-వియోగి

"ఏంతొచ్చింది ర్యాంకు" సుబ్బారావు కొడుకును అడిగాడు.

"ఫస్టు రాలేదు-" తలొంచుకుని చెప్పాడు అప్పారావు.

"ఛీ! తగ్గిపోయిందా?"

"ఆ! రెండవ ర్యాంకు వచ్చింది..."

"ఏదీ నీ ప్రోగ్రెస్ రిపోర్టు."

అప్పారావు ఇచ్చిన దాన్ని చూశాడు... దీంలో కూడా నూటికి నూరు మార్కులు రాలేదు. అంతకుమునుపు తొమ్మిదవ తరగతిలో చాలా వాటిల్లో నూటికి నూరు తెచ్చుకున్నాడు.

"ఏం టీచర్లు బాగా చెప్పడం లేదా?"

"కాదు... పాఠాలు బాగా కష్టంగా ఉన్నాయి- "నసిగాడు.

"ఉంటాయి- టెన్తు క్లాసు కాబట్టి... కాని నూటికి నూరు తెచ్చుకునే వాళ్ళకు కూడా యివ్వేగా పాఠాలు!" ఆలోచన చేస్తూ అన్నాడు.

"నాన్నా! ఈసారి తప్పకుండా ఫస్టు వస్తాను." అప్పారావు హామీ యిచ్చాడు.

"చూడు ర్యాంకులు రాంది ఈ కాలంలో విలువలేదు- పబ్లిక్‌లో నువ్వు ర్యాంకు తెచ్చుకుంటేనే నీకు భవిష్యత్తు! జాగ్రత్త!" హెచ్చరించి వదిలేశాడు.

ఇట్టే కొంతకాలం గడిచిపోయింది..

మళ్ళీ రిపోర్టు సుబ్బారావు చేతికొచ్చింది.

"ఈసారి ఎంత ర్యాంకు వచ్చింది..."

"నాలుగవ ర్యాంకు..."

"అంటే నువ్వు సరిగా చదవడం లేదు?" ఆశ్చర్యంగా అడిగాడు.

"కాదు... మిగతా పిల్లలు కూడా బాగా చదువుతున్నారు..."

"తొమ్మిదో క్లాసుదాకా ఎవరూ ఎప్పుడూ నిన్ను అధిగమించ లేకపోయారు గదా - మరిప్పుడేంటి యిలా అయిపోతున్నావు?" కోపంగా అడిగాడు సుబ్బారావు.

అప్పారావు నీళ్ళు నములుతున్నాడు...

"ఎందుకండి వాడ్ని అలా సతాయిస్తారు. ఈమధ్య కొంచెం ఆరోగ్యం దెబ్బతిని ఉండవచ్చు. వాడే పైకొస్తాడు లెండి -అయినా వాళ్ళు పెట్టే పరీక్షలు పట్టించుకోవాల్సిన అవసరం ఏముంది? పబ్లిక్ గదా మనకు ముఖ్యం!"అంటూ అతని భార్య సురేఖ వెనకేసుకొచ్చింది కొడుకును.

"ఆ! ఉట్టికే ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరిందిట వెనుక టికి!" వెక్కిరించాడు.

"నాన్నా! నన్ను తక్కువగా అంచనా వేయద్దు-" రోషంగా అన్నాడు అప్పారావు.

"ఒరే అప్పిగా! ఆ రోషం చదువులో చూపించు- ప్రతి విద్యార్థికి టెన్తు టర్నింగు పాయింటే... యిక్కడ దెబ్బతిన్నావంటే జీవితంలో కోలుకోలేని దెబ్బ తింటావు" హెచ్చరించాడు.

ఆ తరువాత ప్రోగ్రెస్ రిపోర్టు తీసుకుని చదివాడు- దీనిలోనూ నూటికి నూరు మార్కులు రాలేదు- క్రిందటిసారి కంటే ప్రతి సబ్జెక్టులో ఒకటి రెండు మార్కులు తక్కువొచ్చాయి.

"ఛీ! ఛీ! నాకు సిగ్గుగా ఉంది ఈ మార్కులు చూడ్డానికి. ఇలాగయితే నా ఆశయం నెరవేరదు."చెప్పాడు.

"ఊరుకోండి... ఊరికే వాడ్ని నిరుత్సాహపరచద్దు..." భార్య వారించింది.

"నాన్న! నా భవిష్యత్తు గురించి మీరేం ఆందోళన పడద్దు. నేను పెద్దవాడ్ని అయ్యాను- నాకన్నీ తెల్సు!" ఆరిందాలా హామీ యిచ్చాడు.

సుబ్బారావుకు దిగులు పట్టుకుంది. ఈ వయసులో సరిగా పట్టించుకోకపోతే ఇంక అధోగతి పాలవుతుంది. అతని జీవితం ఈ పోటీ యుగంలో సరియైన ఉద్యోగం రాదు అని బాధ పడ్డాడు.

ఓరోజు సెలవుపెట్టి అప్పారావు స్కూలుకు వెళ్ళి టీచర్లతో మాట్లాడాడు... వాళ్ళు పెద్దగా ఏమీ చెప్పలేకపోయారు సమాధానం.

ఆఫీసు నుంచి ఓ రోజు పెందరాళే ఇంటికొచ్చాడు. అప్పారావు చదువు కుంటూ కనపడలేదు. భార్యను అడిగాడు "ఏడి వీడని?"

"అందరూ కల్సి చదువుకుంటామని వాడి ఫ్రండు రూముకు వెళ్ళాడు" చెప్పింది భార్య సురేఖ.

ఒళ్ళు మండిపోయింది సుబ్బారావుకు.

"ఎప్పటి నించి ఇలా చేస్తున్నాడు? అందరూ కలిస్తే వచ్చేది చదువు కాదు వెధవ అలవాట్లు" చిందులేస్తూ అరిచాడు.

"అయ్యో! ఎందుకలా ఆలోచిస్తారు. మా కాలం వేరు ఈ కాలం వేరు- పది మందితో కల్సి చదివితేనే కాంపిటీటివ్ స్పిరిట్ పెరుగుతుందిట. అందుకని వెళుతున్నాడు-" సురేఖ చెప్పింది.

"ఎక్కడ చెప్పి ఏడ్చాడా?" అడిగాడు అసహనంగా.

"తెలీదు" అంది.

"ఎందుకండి వాడ్ని అలా సతాయిస్తారు. ఈమధ్య కొంచెం ఆరోగ్యం దెబ్బతిని ఉండవచ్చు. వాడే పైకొస్తాడు లెండి -అయినా వాళ్ళు పెట్టే పరీక్షలు పట్టించుకోవాల్సిన అవసరం ఏముంది? పబ్లిక్ గదా మనకు ముఖ్యం!"

సుబ్బారావు విసవిస బయటకొచ్చి- అక్కడి దగ్గర్లో వున్న వెంకట్రావును కలిశాడు. అతను కూడా టెన్తు స్టూడెంటే! అదే స్కూల్లో చదువుతున్నాడు.

''అంకుల్! అనిల్ ఇంట్లో చదువుకుంటారుట. అనిల్ ఇల్లు-'' అంటూ కొన్ని గుర్తులు చెప్పాడు.

సుబ్బారావు అనిల్ యిల్లు వెతికి పట్టుకున్నాడు- భాగ్యవంతుల ఇల్లు! బయట నిలబడి అప్పారావును కేక పెట్టాడు- కాసేపటికి బయటకొచ్చాడు తండ్రిని చూసి ఆశ్చర్యపోయాడు.

''ఏం నాన్నా! ఈ సమయంలో యిక్కడికొచ్చారు.''

''నువ్వెలా అఘోరిస్తున్నావో చూద్దామని- ఎంతమందున్నారు లోపల- ఓ పాతికమందా- బండ్లు చాలా ఉన్నాయి యిక్కడ-''

''వీరు- ఇవ్వాళ అనిల్ బర్త్‌డే ఉంది- అందుకని వచ్చారు.''

''పరీక్షలు దగ్గరకొస్తూంటే నీకు పార్టీలు కావాల్సి వచ్చాయా? నీకు తిండి పెట్టడం దండుగ'' గట్టిగా అరిచాడు.

''నాన్నా! ప్లీజ్! మీకు దండం పెడతాను- మీరు వెళ్ళండి.'' చేతులు జోడించాడు అందరూ వింటారని భయపడుతూ.

''సరే- తొందరగా తగలడు- ఇంటికి రా అప్పుడు చెబుతా!'' సుబ్బారావు మండిపడుతూ వచ్చి సురేఖ మీద కేక వేశాడు.

ఎందుకో అతనికి ఆ వాతావరణం- ఆ భాగ్యం నచ్చలేదు..

ఓ రెండు గంటల తర్వాత వచ్చిన అప్పారావుకు తలంటుపోశాడు. ''ఇలాంటి పిచ్చి వేషాలేస్తే- నీ చదువు మాన్పించేస్తాను. ఏదో బట్టల షాపులో గుమాస్తాగా చేర్పిస్తా- జాగ్రత్త!'' చివరి హెచ్చరిక చేశాడు.

అప్పారావుకు తండ్రి మీద ద్వేషం కలగసాగింది. అనిల్‌తో స్నేహం పెరగ సాగింది.

సుబ్బారావుకు మటుకు అప్పారావు భవిష్యత్తు గురించి దిగులు పట్టుకుంది.

ప్రీ ఫ్రీ ఫైనల్ ఎగ్జామ్స్‌లో కూడా అప్పారావుకు మంచి మార్కులు ఆశించినంత మేరకు రాలేదు. ఇంకా నెల లోపు పబ్లిక్ పరీక్షలు రానున్నాయి.

ఓ ఆదివారం అడిగాడు కొడుకును.

''అప్పిగా! మహాభారతం తెల్సుకదా! దాంలో ఎవరంటే నీకిష్టంరా!''

''కర్ణుడంటే నాకిష్టం నాన్నా!''

''ఎందుకురా! అతను కూడా నీలాగా జీవితంలో విఫలం చెందాడనా?'' ఎగతాళిగా అడిగాడు.

''కారు...కర్ణుడు అతిరథుడు- మహాశూరుడు- అతన్ని ఎదిరించగల్గిన వాళ్ళు లేరు- దాన వీర శూర కర్ణుడ్ని- పాండవులు కపటోపాయంతో చంపేశారు.'' బాధపడుతూ చెప్పాడు.

''దాంలో కర్ణుడి తప్పు లేదా?''

''ఎంతమాత్రం లేదు- కవచ కుండలాలు దానం చెయ్యకపోతే అతన్ని ఎవరూ చంపి ఉండలేరు. నాగా



"నాన్నా! ఈ సమయంలో యిక్కడికొచ్చారు."
"నువ్వెలా అఘోరిస్తున్నావో చూద్దామని-
ఎంతమందున్నారు లోపల- ఓ పాతికమందా-
బండ్లు చాలా ఉన్నాయి యిక్కడ-"
"వీరు- ఇవ్వాళ అనిల్ బర్త్‌డే ఉంది- అందుకని
వచ్చారు."

స్త్రాన్ని కృష్ణుడు గురి తప్పించకపోతే అర్జునుడు బ్రతికేవాడు కాదు-'' అప్పారావు చెప్పుకుపోయాడు.

''అప్పిగా - నువ్వు చెప్పినవి కొంతవరకు రైటు. కాని నాకు తెల్సింది కూడా కొంచెం చెబుతాను విను. తరువాత కావాలంటే ప్రశ్నలు వెయ్యి.

''ఆరోజు కర్ణుడికి- అర్జునుడికి తీవ్ర యుద్ధం జరిగింది. ఘోరాతి ఘోరంగా ఇద్దరూ ద్వంద్వ యుద్ధం చేస్తున్నారు. ఆ సమయంలో కర్ణుడి రథ చక్రం భూమిలోకి కృంగిపోయింది. కర్ణుడు రథం దిగి రథ చక్రాన్ని పైకి లేపడానికి ప్రయత్నించాడు. ఒకడుగు భూమిపైకి లేచింది కానీ చక్రం మటుకు లేపాడు. ఇంతలో కృష్ణుడు అర్జునుడ్ని బాణం సంధించమన్నాడు. కర్ణుడు విరథుడిపైన బాణం వేయడం ధర్మం కాదన్నాడు. ఈ ధర్మాలన్నీ ఇప్పుడు గుర్తుకొచ్చాయా- అభిమన్యుడ్ని ఒంటరిగా చేసి పదిమంది కల్సి చంపినప్పుడు ఏమైంది అని అడిగాడు కృష్ణుడు. దాంతో అర్జునుడు రెచ్చిపోయి బాణం వదిలాడు.

బాణం గుండెల్లో దిగబడి యుద్ధభూమిపైన పడి కర్ణుడు నరక యాతన అనుభవిస్తున్నాడు. అప్పుడు అతను కృష్ణుడ్ని చూసి ఒక ప్రశ్న వేశాడు.

''కృష్ణా! ఇంతటి దాన వీర శూర కర్ణుడినీ నేను -ఎన్నో పుణ్యాలు చేశాను -ఎంతో దానం చేశాను- ఎంతో మంది ధీరులను శౌర్యంతో ఎదుర్కొన్నాను. పరశురాముడి శిష్యుడ్ని! అటువంటి నాకు ఈ దుస్థితి! నాకు ఇటువంటి దిక్కులేని చావు- జవాబు చెప్పు కృష్ణా'' అని అడిగాడు.

''కర్ణా! నీ పుట్టుక నీ చేతిలో లేదు- అలాగే నీవు రాధేయుడిగా పెరిగావు- అదీ నీ చేతిలో లేదు- కాని బుద్ధి వికసించింతర్వాత- విద్య నేర్చుకున్న తరువాత నువ్వు ఒక స్నేహితుడి పక్షానా -పంచనా చేరావు -అదీ నీ తప్పు! ఇనుముతో చేరిన నిప్పుకు ఎలాగయితే సమ్మెట దెబ్బలు తప్పదో- అలాగే దుష్టుడితో చేరిన మంచివాడికి కూడా శిక్ష తప్పదు'' అని కృష్ణుడు నొక్కి వక్కాణించాడు.

కర్ణుడు సిగ్గుతో తల వంచుకున్నాడు. నువ్వు చెప్పినట్లు కర్ణుడు గొప్పవాడు కావచ్చు- అతను కనుక ధర్మరాజుతో స్నేహం చేసి ఉంటే మరింత రాణించేవాడు -కాని తెలివి వచ్చింతర్వాత దుష్ట చతుష్టయంలో ఒకడిగా మెలిగాడు- అదే అతని పతనానికి నాంది పలికింది. కాబట్టి స్నేహాలు విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి! కర్ణుడంతటి వాడే నాశనమయ్యాడంటే మామూలు మనుషులం మనం దుష్టులతోటి -ఆవారాగాళ్ళతోటి స్నేహం చేస్తే ఏమవుతుంది. అలాగే విద్యార్థులు చదువురాని వారితోటి- చదువంటే ఇష్టం లేని వారితోటి- చదువు అవసరం లేని వారితో స్నేహం చేస్తే వాళ్ళ భవిష్యత్తు ఏమవుతుంది.'' సుబ్బారావు చెప్పి బయటకి వెళ్ళిపోయాడు.

కాని ఆ మాటలు అప్పారావులో చలనం కలిగించాయి. టెన్తులో అప్పారావుకు మంచి ర్యాంకు వచ్చిందని చెప్పనవసరం లేదు.

★



సముద్రతలంలో మాత్రమే కన్పించే అరుదైన ప్రాణులివి. తలంలో అంతరిస్తున్న, వృద్ధి చెందుతున్న ప్రాణుల సంతితిని అధ్యయనం చేస్తున్న మాన్‌టెరీ బే ఆక్వేరియం రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ విడుదల చేసిన ఫొటోలివి. మొదటి (ఎడమవైపు) చిత్రంలో కన్పిస్తున్న ప్రాణిని చూశారా. తోకల్లాంటి అవయవాలతో అది మోస్తున్నది గుడ్లసంచిని. ఆరునుంచి ఎనిమిది నెలలపాటు ఆ తిత్తిని అలాగే మోస్తూ, చివరకు సముద్రతలంపై వదులుతుంది. ఆ గుడ్లు పిల్లలుగా వృద్ధిచెందుతాయి. ఇక -రెండో (కుడి) చిత్రంలో కన్పిస్తున్న ప్రాణి దాదాపు అంతరించిపోయింది. చాలాకాలం తరువాత ఈప్రాణి కన్పించడంతో -అధ్యయనవేత్తల ఆనందానికి అవధుల్లేవు. మళ్లీ -దీని సంతతి వృద్ధి చెందగలదన్న ఆశాభావంతో ఉన్నారు. ఎందుకంటే -ఇక్కడ కన్పిస్తున్న ఈప్రాణి పొట్టనిండా ఎన్ని గుడ్లు ఉన్నాయో చూడండి. సముద్రతలం మనిషి అంచనాకు అందని ఓ అద్భుతం అంటే నమ్మాలి మరి.

